# PRESS NOTE ON 16-03-2013

## పాఠ్యాంశంగా ఎన్‌సీసీ..



మాట్లాడుతున్న నన్నపనేని సుధాకర్, పక్కన భాస్కర్, శేఖర్‌ప్రసాద్, నిరంజనరావు, కల్యాణి

తెనాలి అర్బన్, న్యూస్‌లైన్: ఎన్‌సీసీని పాఠ్యాంశంగా చేర్చే అరుదైన అవకాశాన్ని సొంతం చేసుకున్నామని వీఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ అన్నారు. కళాశాల్లో శుక్రవారం ఆయన వివరాలను వెల్లడించారు. ఇప్పటివరకు ఎన్‌సీసీ డ్రిల్‌కే పరిమితమైందని, ఇప్పుడు థియరీ రూపంలో పాఠ్యాంశంగా చేర్చారన్నారు. మానవవనరుల అభివృద్ధి సంస్థ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ఎంపిక చేసిన మూడు కళాశాలల్లో వీఎస్సార్‌కు స్థానం దక్కిందన్నారు. ఈ మేరకు ఢిల్లీలో నిర్వహించిన వర్క్‌షాపుకు కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ ప్రసాద్, ఎన్‌సీసీ అధికారి నిరంజనరావు పాల్గొన్నారని తెలిపారు. శేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ 2013-14లో విద్యార్థులకు ఎన్‌సీసీ పాఠ్యాంశంగా చేరుతుందని, మార్గదర్శకాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

**23న అవగాహన సదస్సు..** ఎన్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల్లో విద్యార్థులను పూర్తి స్థాయిలో తీర్చి దిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నట్లు కరస్పాండెంట్ ఎన్.సుధాకర్ తెలిపారు. విద్యార్థులకు సైకాలజిస్ట్ డాక్టర్ శంకర పిచ్చయ్య, సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు మధుసూదనరావులతో 23వ తేదీన కళాశాలలో అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో కళాశాల సీఈవో ఎన్.భాస్కర్, ఎన్‌సీసీ ఆధికారి నిరంజనరావు, కెమిస్ట్రీ విభాగ అధ్యాపకురాలు కల్యాణి పాల్గొన్నారు.

" సాక్షి - 16-03-2013 "

**SUBJECT NOTIFICATION REGARDING NATIONAL CADET CORPS (NCC) TO BE INDUCTED IN THE UNIVERSITY AFFILIATED COLLEGES (AUTONOMOUS) W.E.F. 2013-14 IN UNDER GRADUATE COURSES ON PILOT PROJECT BASIS**

VSR & NVR (Autonomous) College Tenali with aims to develop character, comradeship discipline, leadership, secular outlook, nationalism, spirit of adventure and the ideals of selfless service amongst the youth of the country is launching National Cadet Corps (NCC) as an non core elective subject from trg year 2013-14 onwards The object is to expose the young dynamic youth towards serving the nation by adopting various learning from the stream of NCC – National Cadet Corps. This would help to inculcate a Defence Services work ethos which is characterized by diligence, perseverance dedication, a regimented way of life and above all resilience and humility. The students from the schools allotted NCC will be preferred to opt this subject on getting admission in this institutions.